# అంధకారాన్ని జయించి వెలుగును ఇచ్చేదే దీపావళి

**ప్రతి ఇంట్లో వెలుగు, సంతోషం, శాంతి నింపాలి.**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల.**

**నిర్మల్, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి)**

నిర్మల్ జిల్లాకేంద్రంలో ఈరోజు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ప్రజలందరికీ, పోలీసు అధికారులకు, సిబ్బందికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖ శాంతులతో, ప్రతీ ఇంట్లో ఆనందం వెల్లి విరువాలని తెలిపారు. పోలీస్ వారు తెలిపిన సూచనలు పాటిస్తూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఆకాక్షించారు.





సోమవారం 20 -10-2025 | పేజీలు: 16



పాఠకులు,ఏజెంట్లు, ప్రకటనకర్తలు శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు


**సెలవు**

దీపావళి పర్వదినం సందర్భంగా నేడు ప్రజాజ్యోతి కార్యాయానికి సెలవు

సోమవారం సంచిక వెలువడదు పునర్దర్శ మంగళవారం .




# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 20 -10-2025 | పేజీలు: 16


# దీపావళి ప్రత్యేకత!

దీపం ప్రకాశించే ప్రదేశం లక్ష్మీదేవికి ఇష్టమైన ప్రదేశం కనుక అదే కాలక్రమేణా దీపావళి పండుగగా మారిందని,దీపావళి లక్ష్మీదేవికి దీపాలతో స్వాగతం పలికే సంప్రదాయంగా మారిందని ప్రజల విశ్వాసం.దీపాన్ని లక్ష్మీస్వరూపంగా భావించి పూజించడం హిందూ సంప్రదాయం. 'లక్ష్మి' అనే నామానికి కాంతి, శోభ, కళ, ఐశ్వర్యం అని అర్థం.దీపావళి పండుగ ముఖ్యంగా నరకాసుర వధ. శ్రీకృష్ణుడిని భార్య సత్యభామ సహాయంతో శ్రీకృష్ణుడు రాక్షసుడైన నరకాసురుడిని వధించి, ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించాడని భావిస్తారు. దీనితో పాటు, రామాయణంలో శ్రీరాముడు వనవాసం ముగించుకుని అయోధ్యకు తిరిగి వచ్చిన రోజుగా మరియు లక్ష్మీదేవి ఆవిర్భవించిన రోజుగా కూడా దీపావళిని జరుపుకుంటారు.

మంచిర్యాలరూరల్ అక్టోబర్19 ప్రజా జ్యోతి

**నరకాసుర వధ:** భూదేవి కుమారుడైన నరకాసురుడు తన అహంకారంతో దేవతలను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేవాడు.అతని పీడ విరగడైనందుకు ప్రజలు సంతోషించి, చీకటిని పోగొట్టడానికి దీపాలు వెలిగించి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాలక్రమేణా ఇది దీపావళి పండుగగా మారింది.

**శ్రీరాముడి పునరాగమనం:** శ్రీరాముడు రావణుడిని సంహరించి, సీతతో సహా అయోధ్యకు తిరిగి వచ్చిన రోజున ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికారని నమ్ముతారు.

**లక్ష్మీదేవి ఆవిర్భావం:** లక్ష్మీదేవి పాల సముద్రం నుంచి ఆవిర్భవించిన రోజు దీపావళి అని కూడా ప్రజలు భావిస్తారు.

**పాండవుల పునరాగమనం:** జూదంలో ఓడిపోయి అరణ్యవాసం, అజ్ఞాతవాసం పూర్తి చేసుకున్న పాండవులు హస్తినాపురానికి తిరిగి వచ్చిన రోజు కూడా దీపావళినే







## కొనుగోలు దారులతో రద్దీగా మారిన
# మంచిర్యాల మార్కెట్





దీపావళి పండుగ సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని అని మార్కెట్ల ప్రాంతాలు కొనుగోలు దారులైన ప్రజలతో రద్దీగా మారాయి. పూలు, దీపాలు ,ఇతర వాటి కోసం మర్కెట్ కు వచ్చిన వారిలో మహిళల సంఖ్యా ఎక్కువగా ఉన్నది .

2లో

# మద్యం షాపులకు
# దరఖాస్తులు గడువు పొడగింపు

**మంచిర్యాల జిల్లాలో చివరి రోజు వరకు 1600 దరఖాస్తులు**

మంచిర్యాల జిల్లాలో చివరి రోజు భారీగా దరఖాస్తులు వచ్చాయి . మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్ లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర, వాటర్ ట్యాంక్ పక్కన ఉన్న సన్ షైన్ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ లో ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం ఏ -4 షాపులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. గత నెల 26న ప్రారంభమైన ఈ దరఖాస్తుల ప్రక్రియ ఈనెల 18 వరకు కొనసాగి తిరిగి ఈ నెల 23 వరకు పొడిగించారు. జిల్లాలోని బెల్లంపల్లి, మంచిర్యాల, లక్షెట్టిపేట , చెన్నూరు ప్రాంతాలకు గాను 73 షాపులకు దరఖాస్తులను ఇక్కడ స్వీకరిస్తున్నారు.




2లో




# కొనుగోలు దారులతో రద్దీగా మారిన మంచిర్యాల మార్కెట్

**మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** నేడు దీపావళి పండుగ సందర్భంగా వివిధ రకాల పూలు, పళ్ళు, కొబ్బరికాయలు తో పాటు ఇతర పూజ సామాగ్రి కొనుగోలు చేయడానికి వచ్చిన ప్రజలతో మార్కెట్లు కిటకిట ఆడుతున్నాయి. మంచిర్యాల పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా వారికి కావలసినవి కొనుగోలు చేయడానికి ఇక్కడికే వస్తుంటారు . జిల్లాలోని పలు పల్లె ప్రాంతాల నుంచి అలాగే స్థానికులైన చిరు , పెద్ద వ్యాపారులు దీపావళి పండుగకు కావాల్సిన బంతి, చామంతి ఇతర రకాల పూలు, అలాగే వివిధ రకాల దీపాలు, ఇతర సామాగ్రి తెచ్చి కుప్పలుగా పోసి అమ్ముతున్నారు. పసుపు రంగు , ఆరంజ్ కలర్ లో ఉన్న బంతిపూలను కిలో 50 రూపాయల నుంచి వంద రూపాయలకు అమ్ముతున్నారు. అలాగే పూల రేట్లు కూడా భారీగా పెంచి అమ్ముతున్నారు. ఇక వివిధ రకాలలో ,వివిధ రూపాల్లో ఉన్న దీపాలను సైజును బట్టి ఒక దీపం ఖరీదు పది నుంచి 50 రూపాయలు, వంద రూపాయలు వరకు అమ్ముతున్నారు. అదేవిధంగా ఇంట్లో నోములు, గౌరీ పూజలు ఉన్నవారికి వారు చేసుకునే పూజలు చేసుకునే కావలసిన పూజా సామాగ్రి అయినా నోము దండలు, కుంకుమ ,పసుపు, విభూది ఉండలు,బుక్క గులాల్ ఇతర వాటిని 100 నుంచి 200 వరకు అమ్ముతున్నా కూడా కొనుగోలు చేసుకుని ఇళ్ళకు తీసుకెళ్తున్నారు. అలాగే పూజకు, గుమ్మాలకు ఉపయోగించే బూడిద గుమ్మడికాయ లను కూడా కుప్పలుగా పోసి అమ్ముతున్నారు. ఇక అరటిపండ్లు, జామ, యాపిల్స్ తదితర అన్ని రకాల పండ్ల ధరలు కోడా తక్కువేమీ లేవు .ఇవన్ని కూడా కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. ఇక చిన్న, పెద్ద, ముదుసలి అనే తేడా లేకుండా అందరికి ఇష్టమైన టపాకాయల షాపులను కూడా భారీగా ఏర్పాట్లు చేశారు . కిలో కు ఇంత అని అన్ని రకాల టపాసులు కలిపి అధిక ధరలకు భారీగా ఉన్నా , తప్పదు కాబట్టి కొనుగోలుదారులు కొని తీసుకేలుతున్నారు .ఏది ఏమైనా దీపావళి పండుగ ఒక రోజు ముందు నుంచే మంచిర్యాల పట్టణం లో సందడిగా మారింది.

# మద్యం షాపులలో దరఖాస్తుల గడువు పొడగింపు

**మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం తో వైన్స్ టెండర్ల దరఖాస్తుకు గడువు ముగిసింది. అయితే ఇదే రోజు బీసీ జేఏసీ బంద్ కారణంగా, అలాగే బ్యాంకులకు కోడా సెలవుల కారణంగా చివరి రోజైన 18 నాడు టెండర్ వేయాలనుకున్న ఆశావాగులకు అవకాశం లేకుండా పోయింది. దాంతో చాలా చోట్ల నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తి రావడంతో మరోసారి అవకాశం కల్పించాలని కోరిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ దరఖాస్తుకు మరో అవకాశం కల్పించారు. ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్లకు ఆదేశాలు కూడా జారీ చేశారు.మద్యం షాపుల లైసెన్స్ కొరకు దరఖాస్తులను ఈనెల 23 వరకు స్వీకరించనున్నట్లు ఎక్సైజ్ శాఖ కమిషనర్ ప్రకటన కూడా విడుదల చేశారు. దాంతో ఈనెల 23న జరగాల్సిన మద్యం టెండర్ల డ్రా కార్యక్రమాన్ని వాయిదా వేసి ఈనెల 27 కు పొడిగించారు. గడువు తొలగింపుతో మరింత మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకునే అవకాశం కలిగిందని చెప్పవచ్చు . అలాగే ప్రభుత్వానికి కూడా పెద్ద మొత్తంలో ఆదాయం కూడా పెరగనున్నది. ఇదిలా ఉండగా మంచిర్యాల జిల్లా లో దరఖాస్తుల వివరాలను ఒకసారి పరిశీలిస్తే మంచిర్యాల లో ఉన్న 73 షాపుల్ గాను చివరి రోజు వరకు మొత్తం 1600 దరఖాస్తులు వచ్చాయి. చివరి రోజు అనుకున్న శనివారం అర్ధరాత్రి వరకు దరఖాస్తులను స్వీకరించారు. గత నెల 26 నుంచి ప్రారంభమైన దరఖాస్తుల వివరాలను గమనిస్తే మంచిర్యాల జిల్లా మొత్తం 65 దరఖాస్తులు ఈనెల 17 వరకు రాగా, ఈనెల 17వ తేదీన వచ్చిన దరఖాస్తులను ఒకసారి పరిశీలిస్తే ఓపెన్ టు ఆల్, గౌడ్స్ ఎస్సీ ఎస్టీలకు రేసెర్వేషన్ లకు కలిపి 433 దరఖాస్తులు వచ్చాయి. ఇక చివరి రోజు అనుకున్న 18 వ



తేది శనివారం తెలంగాణ బీసీల బందు రోజు శనివారం రాత్రి పది గంటల వరకు వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు . శనివారం ఒక్కా రోజే మొత్తం 945 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా మొత్తంగా 73 షాపులకు గాను మొత్తం వచ్చిన దరఖాస్తులు 1600 గా ఎక్సైజ్ అధికారులు తెల్చారు. ఇప్పుడు గడువు పొడగింపు కారణంగా దీపావళి రోజు పండుగ సెలవు దినం కావడంతో, ఈనెల 21, 22, అలాగే చివరి తేదీ 23 సాయంత్రం వరకు మరో 2000 దరఖాస్తులు రావచ్చని ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తోంది. ఈ జిల్లాలో బొగ్గుల ప్రాంతాలు ఉన్నాయి. కోట్లాది రూపాయల మందు అమ్ముడు అవుతుంటుంది. బెల్లంపల్లి ,మందమర్రి, రామకృష్ణాపూర్, మంచిర్యాల, శ్రీరాంపూర్ , ప్రాంతాల్లో ఇతర అన్ని రకాల ప్రజలు, కోల్ బెల్ట్ ప్రాంతాల్లో బొగ్గు గని కార్మికులతో వైన్ షాప్ లన్ని కలకలాడుతుంటాయి. కోట్లాది రూపాయల మందు విక్రయాలు ఎక్కువగా సాగుతుంటాయి. కాబట్టి ఆశావాహులైన దరఖాస్తుదారులు గడువు పొడిగింపు తో వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారీ స్థాయిలో మద్యం దరఖాస్తులను వేసే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి. దాంతో ప్రభుత్వ ఖజానాకు ఈ ప్రాంతం నుంచి ఎక్కువ ఆదాయం వచ్చే అవకశాలు ఉన్నాయి .

# ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశాను

- పద్మల్ పూరి కాకో ఆలయంలో ప్రత్యేక పూజలు
- మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



**దండేపల్లి, ప్రజాజ్యోతి :** పద్మల్ పూరి కాకో ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు అన్నారు. ఆదివారం దండేపల్లి మండలంని గుడిరేవు గ్రామంలో కొలువైన ఆదివాసీ ఆరాధ్య దైవం శ్రీ పద్మల్ పురి కాకో ఏత్మాసార్ ఆలయంలో ఏత్మాసార్ గుస్సాడి దర్బార్ ఉత్సవాలలో పాల్గొని, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దివాకర్ రావు మాట్లాడుతూ వారు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఆలయ అభివృద్ధి కి ఎంతో కృషి చేశారని తెలిపారు.గతంలో 32 లక్షల రూపాయలు ఆలయ అభివృద్ధి కేటాయించామని గుర్తు చేశారు. పద్మల్ పురి కాకో అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో దండేపల్లి మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్ ,మాజీ వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, నాయకులు రేణి శ్రీనివాస్, రమణయ్య(బుజ్జి),గుర్రాల నరేష్,ఎల్లపు సుభాష్,గొల్లపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాడీ బిల్డింగ్ పోటీలలో పతకాలు సాధించిన సింగరేణి కార్మికులు

**మంచిర్యాల ,19,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి కార్మికులు పతకాలు సాధించారు . మహారాష్ట్రలోని నాగపూర్ లో ఈనెల 14 నుండి 16 వరకు జరిగిన కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి కార్మికులు పత కాలు సాధించారు. 75 కిలోల విభాగంలో జనగామ మొగిలి రజత పతకం సాధించగా, పెసరి అర్జున్ 70 కిలోల విభాగంలో కంచు పతకం సాధించారు. పతకాలు సాధించిన వీరిని మంచిర్యాల , బెల్లంపల్లి స్కై జిమ్ నిర్వాహకులు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.








# బొగ్గుగని కార్మికులకు,మాజీ విశ్రాంత కార్మికులకు వైద్యపరంగా కల్పిస్తున్న సిపిఆర్ఎంఎస్ అమౌంట్ పెంచదానికి కృషి

- కోల్ ఇండియా యాజమాన్యంతో జరిగిన చర్చలు
- బిఎంఎస్ ప్రతినిధులు ఎం రమాకాంత్, పులి రాజిరెడ్డిలు



**మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** బొగ్గు గని కార్మికులకు ,మాజీ విశ్రాంత కార్మికులకు వైద్యం పరంగా కల్పిస్తున్న కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీమ్ (సిపిఆర్ఎంఎస్) లో అమౌంట్ పెరగడానికి బిఎంఎస్ కృషి చేస్తున్నట్లు బిఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రమాకాంత్, గౌరవ సలహాదారు పులి రాజిరెడ్డిలు ఆదివారం తెలిపారు. ఈనెల 16న కలకత్తాలో కోల్ ఇండియా యాజమాన్యం , బిఎంఎస్ యూనియన్ ప్రతినిధులతో జరిగిన చర్చలో పనిచేస్తున్న, పదవి విరమణ పొందిన కార్మికులకు అలాగే కాంట్రాక్టు కార్మికులకు ఈ సిపిఆర్ఎంఎస్ పథకం లో ప్రస్తుతం ఇస్తున్న అమౌంటును పెంచాలన్న ప్రధాన అంశంగా సుదీర్ఘ చర్చ జరిగినట్లు తెలిపారు. ఇందులో ముఖ్యంగా పదవి విరమణ పొందిన కార్మికుల వైద్య ఖర్చులు కనీసం 15 లక్షలకు ఇవ్వాలని డిమాండ్ చేయగా,కోల్ఇండియా యాజమాన్యం పరిశీలించి అంగీకరించనున్నట్లు తెలిపారు. జూన్,2011 కంటే ముందు పదవి విరమణ అనగా దిగిపోయిన కార్మికులకు పెన్షన్ తక్కువగా లభిస్తున్న విషయంపై కూడా సుదీర్ఘంగా చర్చలు జరిగినట్లు తెలిపారు. సింగరేణి కార్మికులకు ,విశ్రాంత కార్మికులకు అపోలో, యశోద తదితర ముఖ్య ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యం కల్పించాలని కూడా కోరినట్లు తెలిపారు. అలాగే తక్కువగా చాలీచాలని పెన్షన్ వస్తున్నందున పెన్షన్ ను కూడా పెంచాలన్న విహాయం పై చర్చలు జరిగాయన్నారు. పదవి విరమణ పొందిన కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో యూనియన్ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున పాల్గొని పలు విషయాలపై మాట్లాడినట్టు తెలిపారు. ఏది ఏమైనా కూడా సిపిఆర్ఎంఎస్ పథకానికి తప్పనిసరిగా ఇప్పుడు ఇస్తున్న 8 లక్షల నుంచి కనీసం 15 లక్షల వరకు పెంచినట్లయితే వృద్ధాప్యంలో ఉన్న సింగరేణి విశ్రాంత కార్మికులకు వైద్య పరంగా మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.

**సిపిఆర్ఎంఎస్ మొత్తాన్ని పెంచాలి .... రిటైర్డ్ ఎంప్లాయిస్...**

సింగరేణికార్మికులు ఉద్యోగ విరమణ చేసిన తర్వాత దంపతుల వైద్య సౌకర్యం కోసం యాజమాన్యం 2018 సంవత్సరంలో కాంట్రిబ్యూటరి పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ పథకం ( సిపిఆర్ఎంఎస్ ) అమలు పరించింది ఈ వైద్య పథకం లో కార్మికులు చేరాలంటే 40 వేలు చెల్లించాలి . ఇందుకు సింగరేణి యాజమాన్యం ఒప్పందం చేసుకున్న ఎంప్యానల్ హాస్పిటల్స్ లో రిటైర్డ్ కార్మిక దంపతులకు జీవితం మొత్తంలో 8 లక్షల ఇన్-పేషంట్ వైద్య లభిస్తున్నది .కానీ వయస్సు మళ్ళిన తరువాత వచ్చే బి.పి., షుగర్, మోకాళ్ల నొప్పులకు మందులు తీసుకోవాలంటే వారు పనిచేసి దిగిపోయిన ప్రాంతాల్లోని సింగరేణి దవాఖానలో మందులు తీసుకొనవలసి వస్తుంది . హైదరాబాద్,చెన్నై ,డిల్లి, బెంగలూరు, తదితర ,సుదూర ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్న రిటైర్డ్ ఎంప్లాయిస్ సింగరేణి దవాఖానలో మందులు తీసుకోవాలంటే శ్రమ,ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా మారింది .మందులు కొనుగోలు చేయాడానికి వారికీ వచ్చే నెలకు పెన్షన్ సరిపోవడం లేదని సిపిఆర్ఎంఎస్ అమౌంట్ ను పెంచాలన్నీ రిటైర్డ్ ఎంప్లాయిస్ కోరుతున్నారు .బిఎంఎస్ కృసి తో అయిన వీరి ఆశ నెరవేరుతుందా లేదా చూడాలి మరి .

# దీపావళి సందర్భంగా ఓ వృద్ధురాలికి వెలుగుకు నింపినశ్రీ శివ రామ సాయి యూత్...

- వృద్ధురాలికి చేయూతనందించిన యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్.
- అనాథ వృద్ధురాలికి సిలిండర్ గ్యాస్ తో పాటు, 30కిలోల బియ్యం కట్ట అందించిఆదుకొని మానవత్వం చాటుకున్న యువకులు..
- యువత సేవ మార్గంలో ముందుండాలి యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్...



**చింతలమానేపల్లి:అక్టోబర్ 19,(ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానెపల్లి మండలంలోని డబ్బా గ్రామంలో శ్రీ శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద వ్యవస్థాపక అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ చొరవతో డబ్బా గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలికి సిలిండర్ గ్యాస్ తో పాటు 30 కేజీల బియ్యం అందించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన పూసల జగదాంబ అనే వృద్ధురాలు నెల పెన్షన్, 6కిలోల రేషన్ బియ్యం తో జీవనం సాగిస్తుంది.తన భర్త పూసల చంద్రయ్య గత కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు వీరికి సంతానం లేకపోవడంతో వృద్ధురాలు జగదాంబ ఒంటరిగా జీవిస్తుంది.దవంట చేసుకోవడానికి కనీసం కట్టెల పొయ్యి కూడా లేక వంట చేసేవారులేక జగదాంబ అనే వృద్ధురాలు నానా ఇబ్బందులు పడుతున్నా విషయాన్ని కాలని వాసులు పాన్ ద్వారా %బా=బా% యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ కి సమాచారం అందించారు. దీంతో విషయం తెలుసుకున్న యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ యూత్ సభ్యులతో గ్రామస్థులతో కలిసి అనాథ వృద్ధురాలికి గ్యాస్ సిలెండర్ తోపాటు 30 కేజీల బియ్యం అందించి మానవత్వం చాటుకున్నారు గత 13సంవత్సరాలుగా స్వచ్ఛంద సంస్థ ద్వారా నియోజక వర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇలాంటి విషయాలు తమకు సమాచారం అందించాలని, ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ తెలిపారు. నియోజక వర్గంలో ఏ ప్రాంతమైన తమకు తోచిన సహాయాన్ని అందించి సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుంటామని, యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు విలాస్,విజయ్, యువ నాయకులు డోంగ్రి సంతోష్,జుమిడి సాగర్, మున్నుబాయ్,బండ శేఖర్, పురం రాకేష్, గ్రామస్తులు జుమిడి వసంత్, దూలం బక్కయ్య, పానుగంటి వెంకటేష్ ఎడ్ల లక్ష్మి, బురుస చిలుక,లక్మన్, జగదీష్, రాకేష్, అశోక్ నవీన్ శ్రీనివాస్,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు




# తలండి శ్రావణి హత్య కుల దురహంకార హత్యనే....

- నిందితుడు శివార్ల సత్తయ్య కుటుంబాన్ని కఠినంగా శిక్షించాలి....
- మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలి....
- తెలంగాణ ఆదివాసీ సంఘాలు, డివైఎఫ్ ఐ, ఏఐఏ డబ్లు, ప్రజాసంఘాల డిమాండ్....

**చింతలమానేపల్లి:అక్టోబర్ 19,(ప్రజా జ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలంలోని గెర్రే గ్రామంలో శివార్ల సత్తయ్య బేస్త కులానికి చెందిన వ్యక్తి తన కొడుకు కులం తక్కువ అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడని, కక్షపూరితంగా ఇంట్లో ఎవరు లేని సమయంలో కోడలు శ్రావణి పై కత్తి, గొడ్డలితో దాడి చేసి,కిరాతకంగా హత్య చేశాడు. ఈ హత్యను సిపిఎం,ప్రజా సంఘాల నాయకులు కుల దురాహంకార హత్యగా భావిస్తున్నామని అన్నారు. ఆదివారం రోజు సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు గెర్రే గ్రామంలో శ్రావణి అంత్యక్రియలో పాల్గొని, అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నెర్పల్లి అశోక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ మాట్లాడుతూ శ్రావణి హత్య ముమ్మాటికి కుల దురాహంకార హత్యనే అని ఇటువంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీస్ శాఖ వాళ్ళు కఠిన చర్యలు తీసుకోవాలని, ఉన్న చట్టాలను ఉపయోగించి హత్యకు పాల్పడిన శివార్ల సత్తయ్య కుటుంబ సభ్యులు అయిన తన భార్య, పెద్దకొడుకు, కోడలు లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వీరికి పడే శిక్షను చూసి ఇంకా ఎవరైనా ఇటువంటి పని చేయాలంటే భయపడే విధంగా పోలీస్ శాఖ వ్యవహరించాలని కోరారు. నిందితుడు ఇల్లు, హత్యకు గురైన శ్రావణి ఇల్లు ఎదురు ఎదురుగా ఉండడం ఎన్నటికైనా ప్రమాదమేనని అన్నారు. సత్తయ్య కుటుంబ ఉంటున్న స్థలం ప్రభుత్వ స్థలమని శ్రావణి కుటుంబానికి ఇవ్వాలని, గ్రామస్తులు సూచించారని అలా చేయడం ద్వారా కొంతైనా కుటుంబానికి న్యాయం జరుగుతుందని మేము కూడా భావిస్తున్నామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికానంద్, జిల్లా ఉపాధ్యక్షులు నిఖిల్, జిల్లా సహాయ కార్యదర్శి తిరుపతి, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దిగిడ బక్కన్న, మండల అధ్యక్షులు సిడాం శంకర్, మండల నాయకులు సిడా%శీ% శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలు



**దండేపల్లి,అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** దండేపల్లి మండలం, నాయి బ్రాహ్మణుల కుల దైవం అయినటువంటి శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు కంది శంకరయ్య చిత్రపటాన్ని పూలమాలవేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులస్తులు శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి ని ప్రతిరోజు అందరు పూజించాలని ప్రతి షాపులో ఈ ఫోటో పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపునుటి రమేష్, నడిగొట్టు శేఖర్, మండల మల్లేష్, పసుపునుటి తిరుపతి, మద్రిపల్లి వెంకటేష్, రమేష్, శ్రీధర్, ముత్యాల రాజన్న, సాయిరాం, చిట్యాల రాజన్న,మామిడాల మొగిలి నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలల, షెడ్యూల్ కులాల సమస్యలను పరిష్కరించాలి

మంచిర్యాల, 19, అక్టోబర్ ( ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లాలో, కోటపల్లి మండలంలో గురుకుల పాఠశాలల షెడ్యూల్ కులాల సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా బిజెపి నాయకులు కోరారు. మంచిర్యాలకు వచ్చేసిన భారత్ ప్రభుత్వ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ను ఆదివారం కలిశారు. మంచిర్యాల గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్న సమస్యలపై, అలాగే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, షెడ్యూల్ కులాల హాస్టల్స్ సమస్యలపై, ముఖ్యంగా కోటపల్లి మండల కేంద్రంలో గల ఎస్సీ బాయ్స్ హాస్టల్ గురించి దరఖాస్తు ను ఇచ్చినట్లు నాయకులు తెలిపారు . తమ వినతిపై స్పందించి ఈ విషయమై షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శి హైదరాబాద్ వారికి తెలియజేసి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ , గాజుల ముఖేష్ గౌడ్ మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మంత్రి సురేఖ రామయ్య మాజీ ఎంపీపీ కోటపల్లి, మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ కార్యదర్శి,, మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ ఆఫీస్ కార్యదర్శి మల్లికార్జున లు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

రామకృష్ణాపూర్, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): సాయం.. చదివితే రెండు అక్షరాలే కావొచ్చు. కానీ అందిస్తే దాని విలువ జీవితాంతం. సాయం చేసే తత్వం అతి కొద్ది మందికే సాధ్యం. ఉన్నదాంట్లో కొంత అందించి అండగా నిలిచే హృదయం ఉండాలి. అలాంటి కోవకే చెందిన గోదావరిఖని వాస్తవ్యులు మీసాల సతీష్ కుమార్ దంపతులు, వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక సూపర్ బజార్ సెంటర్ వద్ద ఆదివారం ఆరు నిరుపేద కుటుంబాలకు 15వేల రూపాయల విలువ గల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీసాల సతీష్ కుమార్ మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకొని నిత్యవసర సరుకులను మూగజీవుల సంరక్షణ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి నెల నిరుపేదలకు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి తనతో పాటు సహాయ సహకారాలు అందించిన తన సోదరుని స్నేహితులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మీసాల సతీష్ కుమార్, ఉప్పుల శ్రీధర్ ను స్థానికులు శాలువాతో సన్మానం చేసి తను చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూగజీవుల సంరక్షణ సంఘం వ్యవస్థాపకులు బాబురావు, ఉప్పుల శ్రీధర్, కేశవరపు సత్య వెంకట్, నిమ్మల సంతోష్ రెడ్డి, యలంగిరి హర్ష రెడ్డి, మేడిపల్లి రోహిత్ రెడ్డి, మీసాల కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాపరమైన సంక్షోభంపై వెంటనే చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



మంచిర్యాల ,18,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాపరమైన సంక్షోభంపై వెంటనే చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాపరమైన అత్యవసర సంక్షోభంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక, ప్రణాళిక మరియు ఇంధన శాఖ) భట్టి విక్రమార్క మల్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ లకు ప్రత్యేక లేఖలను పంపించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ (బాస్) కింద చదువుతున్న దాదాపు 25 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లింపులు ఆలస్యం కావడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, కొంతమంది పిల్లల తల్లిదండ్రులు వచ్చి తనకు స్వయంగా విజ్ఞప్తి చేశారని ఎంపీ తెలిపారు. ప్రభుత్వం నుంచి సుమారు 200 కోట్లు ప్రైవేట్ పాఠశాలలకు చెల్లించాల్సి ఉందని, ఈ ఆలస్యంతో పాఠశాలలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తూ తరగతులకు అనుమతించ కపోవడం, హెచ్చరికలు ఇవ్వడం, సదుపాయాలను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద, వెనుకబడిన కుటుంబాలు తీవ్ర సమస్యల్లో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే తీసుకోవాల్సిన మూడు ప్రధాన చర్యలు సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు పెండింగ్ రీయింబర్స్మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల విద్యలో అంతరాయం కలగకుండా చూడాలన్నారు .బాస్ పథకం కింద ఉన్న పాఠశాలలకు ఆదేశాలు ఇవ్వాలని, చెల్లింపులు లేవన్న కారణంతో విద్యార్థుల ప్రవేశం లేదా తరగతులను నిరాకరించ కూడదన్నారు .భవిష్యత్తులో నిధుల విడుదలకు పారదర్శకమైన, సమయబద్ధమైన విధానం రూపొంది ంచాలని సూచించారు .ఈ విద్యార్థులు సమాజంలోని అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందినవారని, వారికి నాణ్యమైన విద్య అందించడమే సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ప్రతీక అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి లక్ష్మణ్ కుమార్ లు ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తు రక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.



-ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి): పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ బోథ్ రేంజ్ సౌజన్యంతో బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆవు పేడతో తయారుచేసిన ప్రమిదల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించని, ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఆవుపేడతో ప్రమిదలను తయారుచేసి ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఆవు పేడతో తయారు చేసిన ప్రమిదలకు మండే స్వభావం బాగుంటుందని, ఉపయోగించిన తర్వాత మట్టిలో కలిసిపోయే స్వభావంను కలిగి ఉండటం వలన వీటి వాడకంతో పర్యావరణానికి మేలే తప్ప ఎలాంటి కీడు లేదన్నారు. బోథ్ ప్రాంత ప్రకృతి, వన్య సంపదను, ఈ ప్రాంత జలపాతాల విశిష్టతను ప్రపంచం ముంగిట నిల్పడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ కోసం సొసైటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఇటీవలే అటవీశాఖ, బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రఖ్యాత పొచ్చేర జలపాతం వద్ద రివర్ రాఫ్టింగ్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా బోథ్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చి ఎట్టిందని అన్నారు. భవిష్యత్తులో సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. అనంతరం సొసైటీ అధ్యక్షుడు షేక్ అలీ మాట్లాడుతూ బోథ్ ప్రాంతంలోని వన సంపద, ముఖ్యంగా జలపాతాల ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలపాలన్న లక్ష్యంతో సొసైటీని ఏర్పాటు చేశామని తెలిపారు. భవిష్యత్తులో సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణ హితమైన అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. వన్య ప్రాణుల సంరక్షణపై ఈ ప్రాంత విద్యార్థులు, రైతులు, ప్రజలలో అవగాహన కల్పిస్తామని, స్థానిక యువతకు, మహిళలకి ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ రేంజ్ అధికారి ప్రణయ్, ఎంపీడీవో రమేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు వసంత, ఐకేపీ సిబ్బంది, సొసైటీ ఉపాధ్యక్షుడు దాసరి పురుషోత్తం, సభ్యులు అబ్దుల్ రౌవుఫ్,సాయికుమార్,మునిగెల శ్రీధర్, నాగరాజ్, అల్లం సాయికృష్ణ, పాలేపు గణేష్, లింగంపల్లి సంతోష్, నాగరాజు, రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వాంజిరి గ్రామానికి చెందిన ముగ్గురు దివ్యచక్ర వాహనదారుల దుర్మరణం






**మోతుగూడ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం- ఆసిఫాబాద్ హాస్పిటల్‌కి తరలింపు**

**ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్ట్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 19:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్ మండల పరిధిలోని వంజిరి గ్రామానికి చెందిన డోంగ్రే సిద్ధార్థ కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ ఘటన వంజిరి గ్రామంలోని వాసులను విషాదంలో మునిగించింది. వివరాల ప్రకారం, ముగ్గురు దివ్య చక్ర వాహనదారులు ఆసిఫాబాద్ వైపు వెళ్తుండగా, మోతుగూడ గ్రామ శివారులో ఎదురుగా వచ్చిన కారు వేగంగా ఢీకొట్టింది. ఢీ తీవ్రంగా ఉండటంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాద స్థలానికి చేరుకున్న కాగజ్‌నగర్ పోలీసులు మృతదేహాలను ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పంచనామా నిర్వహించారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని గుర్తించబడింది. ఈ ఘటనతో వంజిరి గ్రామంలో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొని, ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు క్షణాల్లో మృతిచెందడంపై గ్రామస్థులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రతినిధులు మృతుల కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇచ్చారు. పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకుని, డ్రైవర్ పరారీలో ఉన్నాడని, పట్టుకోవడానికి గాలింపు కొనసాగుతున్నాయని తెలిపారు.

# గత సంవత్సరం చోరీ కేసును దర్యాప్తు చేస్తూ నిందితుని పట్టుకున్న పోలీసులు




**వారి వద్ద నుండి వెండి ఆభర ణాలు స్వాధీనం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన డిఎస్పి వహీద్ ఉద్దీన్**

**సిర్పూర్ (టి) అక్టోబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కాగజ్నగర్ మండలం, పట్టణ కేంద్రంలోని బాలాజీ నగర్ లో గత సంవత్సరం అక్టోబర్ 13న జరిగిన చోరీ కేసు దర్యాప్తును చేదించిన పోలీసులు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో పోలీస్ సిబ్బందితో కలిసి వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పి వహీదోద్దీన్ కాగజ్ నగర్ పట్టణంలోని బాలాజీ నగర్ కు చెందిన బొల్లు ప్రసాద్ శ్యామల దంపతులు సంవత్సరం దీపావళి పండగ సందర్భంగా ప్రమిదలు కొనుగోలు చేయడానికి వెళ్ళగా ఇంటి తాళాలు పగలగొట్టిన దుం డగులు 17 తులాల బంగారు ఆభరణాలు చోరి గురయ్యాయని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు ఈ చోరీ కేసును చేదించి ఎట్టి కేకలకు దొంగతనా నికి పాల్పడిన నిందితులు గౌతమ్ బిశ్వాస్,సమీర్ మండల్ లను అదుపులో తీసుకొని వారి వద్ద నుండి బంగారు,వెండి ఆభర ణాలు స్వాధీనం చేసుకున్నారని అన్నారు.దొంగతనానికి పాల్పడిన బిశ్వాస్ మరియు సమీర్ మండల్ ఇద్దరు కూడా నేర చరిత్ర కలిగిన వారని ఇదివరకే వీరిపై సుమారుల5 కేసులు ఉన్నాయన్నారు. కాగా సమీర్ మండల్ ప్రస్తుతం మహా రాష్ట్ర ఓ కేసు విషయంలో జైలు లో ఉన్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీతో పాటు పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# కలగా మిగిలిన ఖానాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**ఖానాపూర్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి :** గత రెండు దశాబ్దాలుగా ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రజా ప్రతినిధుల ఎమ్మెల్యేల హామీలు కలగానే మిగిలిపోయాయి ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో ఖానాపూర్ డిగ్రీ కళాశాల అంశాన్ని తీసుకొని త్వరలో ఏర్పాటు చేస్తామంటూ హామీలు ఇచ్చారు తప్ప అది అమలు చేయడంలో విఫలమయ్యారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు ఇటీవల ప్రక్క జగిత్యాల జిల్లా ధర్మపురి లో సైతం కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ ప్రకటించడం తో ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు దీనికి అన్ని పార్టీలకు చెందిన స్థానిక నాయకత్వ లోపమే కారణమని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు పట్టణంలో ఇప్పటికే మూడు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశారు కానీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉసేత్తకపోవడం శోచనీయం అన్నారు ఖానాపూర్ పాత తాలూకా ఖానాపూర్ కడెం దస్తురాబాద్ పెంబి మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు లేకపోవడం దీన్ని పట్టించుకున్న స్థానిక నాయకత్వంతో పాటు గెలిచిన ఎమ్మెల్యేలు సైతం పెడచవినా పెట్టడం పరిపాటుగా మారింది ఖానాపూర్ కడెం మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా పెంబి దస్తురాబాద్ మండలాల్లో జూనియర్ కళాశాలతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు ఇప్పటికైనా ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చొరవ తీసుకొని కళాశాలల ఏర్పాటుకు పూనుకోవాలని దీనికి స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు ఆయా మండలాల గ్రామ పెద్దలు విద్యార్థుల పేరెంట్స్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



# ఐఎంఏ మంచిర్యాల నూతన కార్యవర్గం ఏర్పాటు

**మంచిర్యాల, 19, అక్టోబర్( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణం లోని పాత మంచిర్యాలలో ఉన్న ఐఎంఏ బిల్డింగులో శనివారం 2025-26 కు గాను ఐఎంఏ నూతన కార్యవర్గ కమిటీ ని ఎన్నుకొని ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా డాక్టర్ రావుల రవిప్రసాద్, ముఖ్య కార్యదర్శిగా డాక్టర్ అనిల్ ముత్తినేని,కోశాధికారిగా డాక్టర్ సంతోష్ చందూరి ఎన్నుకున్నారు. .ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎగ్గన శ్రీనివాస్(టీజీఎంసీ మెంబర్ లీగల్ అండ్ ఎథికల్ కమిటీ) హాజరై మాట్లాడుతూ,కొత్త కార్యవర్గం డాక్టర్స్ సమస్యలను పరిష్కరించటంతో పాటు ప్రజారోగ్య సంరక్షణకు కృషి చేయాలన్నారు. ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యం పరంగా దెబ్బతీసున్న వాళ్ళపైన ఐఎంఏ నుంచి తగిన విధంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైద్య వ్యవస్థ ప్రక్షాళన దిశగా మంచిర్యాల డాక్టర్స్ మరో అడుగు పడిందని నూతన కార్యవర్గం ప్రజా ఆరోగ్యం మెరుగు పరుచడానికి,ప్రజలకు నాణ్యమైన వైద్యం అందే విధంగా కృషిచేస్తుందని ప్రకటించారు. నకిలీ డాక్టర్స్ నుంచి ప్రజలను కాపాడే పనిలో టీజీఎంసితో కలిసి పనిచేస్తారన్నారు.. ఈ సందర్భంగా ఎన్నికైన కొత్త కార్యవర్గంతో డాక్టర్ ఎగ్గన శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేపించారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు డాక్టర్ లు విశ్వేశ్వర రావు, చంద్రదంత్, కెఎంఎన్ శ్రీనివాస్, సురేష్, సాల్మన్ రాజ్, సుఖ భోగి, జ్యోతిర్మయి, ప్రవీణ్ కుమార్, లక్ష్మీనారాయణ, స్వరూప రాణి, కీర్తి, కుమార్, జ్యోతి, రమణ, భరత్ వంశీ, బద్రి నారాయణ, మల్లేష్, ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్ చీకోటి, అభిషేక్ చిద్దం, బిల్ల వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పండుగ వేళ తీవ్ర విషాదం

**రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ మండలం మోతుగూడ జాతీయ రహదారి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించడం జిల్లా ప్రజలను తీవ్రంగా కలచివేసింది.?ఈ విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి వెంటనే స్పందించి, మృతదేహాలను ఉంచిన ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి చేరుకున్నారు. మృతులను (జగన్, అనసూయ, చిన్నారి ప్రజ్ఞాశీల్) చూసి ఆమె తీవ్ర భావోద్వేగానికిలోనై, కన్నీటి పర్యంతమయ్యారు. ?ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి చెందడం, దీపావళి పండుగ వేళ ఇలాంటి విషాదం జరగడం తన హృదయాన్ని కలచివేసిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, మీకు కుటుంబానికి అండగా ఉంటానని వారికి ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.



# ఈ పేదల బతుకెన్నడు మారునో అర్హులకు అందని ద్రాక్షగా ఇందిరమ్మ ఇండ్లు





- వచ్చిన వారికే, ఇచ్చిన వారికే ఇచ్చారని బాధితుల ఆవేదన
- తడకల, కవర్లతో కప్పుకుని బతుకుతున్న వారికి నిరాశ
- మా బతుకు చూసైనా ఇల్లు చూసైనా దయ చుపాండయ్యా:బాధితులు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** పేదల బతుకులో అంధకారం కనిపిస్తుంది.అన్ని విధాలుగా పేదరికం కారణంగా కష్టాలను అనుభవిస్తున్న వారిని పట్టించుకునే నాధుడు కరువయ్యారని కలచివేస్తున్న వారి మాటలు పేదరికం వల్ల వారికి కనీసం ఇందిరమ్మ ఇల్లు కూడా రాలేక పోతుందని నొసలు కొట్టుకుని బాధిస్తున్నా సంఘటన ఈ పరిస్థితి వారి జీవితాన్ని అంధకారంగా మారుస్తుంది. ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశలు ఆడిఆశలు అవుతున్నాయా అంటూ విలపిస్తున్నారు. దరఖాస్తులు ఇచ్చి, దండం పెట్టిన ఇందురమ్మ ఇండ్లు మంజూరు కావడం లేదన్నారు. పేదరికం వల్ల అకాల ఆత్మ హత్యలు, మానసిక వ్యధలు, ప్రపంచంతో వెనుకబడిపోవడం జరుగుతుందని వారు అంటున్నారు. పేదరికం తొలగించేందుకు ప్రభుత్వాలు, సామాజిక సంస్థలు పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు,పథకాలు ఉపాధి అవకాశాలు, విద్య, ఆరోగ్య సేవలను అందిస్తున్నాయి.కానీ అవేవి అర్హులైన పేదల గుడిసెల్లోకి పోవడం లేదని కష్టాలు వారిని వెంటాడుతున్నాయి. పేదల జీవితాలు ఇక మారవ అన్నట్లుగా వారి గుండె బరువయింది. ఈ పేదల సమస్య పరిష్కారం కావాలంటే దేవుడే దిగివచ్చి పాలించాలా అనేది ప్రశ్నార్థకంగా మారింది. పేదరికం కారణంగా వచ్చే అంధకారాన్ని దాటిపోడానికి వారు అష్టకష్టాలు పడుతున్నారు. అయిన వారికి ప్రభుత్వ పథకాలు అందని ఆవడా ధూరంలో ఉంటున్నాయని అంటున్నారు. ఇందిరమ్మ ఇల్లు అందడం పేదలకు కష్టంగా మారుతుందని బాధితులు చెబుతున్నారు. అందరికి సమాన అవకాశాలు దక్కనట్టు పరిస్థితులు ఉంటున్నాయన్నారు.పేదలకు ఇందురమ్మ ఇళ్ల కల తక్కువ మంది పేదలకు మాత్రమే నిజం అవుతోందని అర్హులైన మరికొందరు ఆందోళన చెందుతున్నారు. ఇందురమ్మ ఇండ్లు ఇస్తున్న ప్రభుత్వం అందులో అనేక పేదలకు ఇండ్లు అందకపోవడం వల్ల అర్హులైన పేదల బతుకులు ఇంతేనా అనేది గమనార్హం.వాంకిడి మండలంలోని బంబారా గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ నివసిస్తున్న నిరులేదరికంలో బతుకు ఏళ్లదిస్తున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు రాలేవని బాధితులు నాయిని లలిత,రమేష్ బాధను వెళ్లగక్కారు. తాము వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ పేదరికాన్ని గడుపుతున్నా తమని ఎవరు కనికరించడం లేదని అన్నారు. పలుమార్లు అధికారుల వద్దకు ఇందిరమ్మ ఇల్లు కావాలని కోరిన ఇల్లు రాలేదని ఇయ్యలేదని కన్నీళ్ళు పెట్టుకున్నారు. వర్షాలు వస్తే ఇంట్లోకి నీరు చేరుతుందని,గుడిసె వేసుకుని చుట్టుపక్కల కవర్లు, మట్టి గోడలు పెట్టుకుని బతుకున్న తమ ధీన పరిస్థితి అధికారులకు కానరావడం లేదా అను ప్రశ్నించారు. ఇంకెన్నాళ్లు ఈ పేదలు మట్టి గోడల్లో, పేదరికంలోనే మగ్గిపోవాలా అన్నారు. ప్రభుత్వాలు, నాయకులు మారిన పేదల బతుకులు మాత్రం మారడం లేదన్నారు. తమకు చివరికి ఎవరిపైనా కూడా నమ్మకాన్ని కూడా కోల్పోతున్నామన్నారు. పేదల బతుకులను చూసి అధికారులు పట్టించుకోవాలంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలందరికీ సొంత ఇళ్ళు అందించేందుకు ఇందిరమ్మ ఇళ్లు అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా అర్హులైన పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు ఇంటి నిర్మాణ ఆర్థిక సహాయం పొందగలుగుతారనేది కొందరికే అన్నట్లుగా తెలుస్తుందని బాధిత వ్యక్తులు ఆందోళన చెందుతున్నారు. అర్హులు కాకపోయినా ఇళ్లు అందిన సంఘటనలు గ్రామంలో ఉన్నాయని అర్హులైన బాధితులు ఆరోపించారు. గ్రామాల్లో అర్హులకు కెటాయించాల్సిన ఇందురమ్మ ఇండ్లు అనర్హులకు కేటాయించడంపై వారు వాపోయారు. గ్రామసభలలో మొరపెట్టుకున్న ఫలితం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అర్హులకు అధికారులు మొండి చేయి చూపించారన్నారు. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.అర్హులైన వారికి ఇందిరమ్మ మంజూరు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం పథకాన్ని పేదలకు ప్రవేశ పెట్టిన అర్హులకు అందని ఇందిరమ్మ ఇండ్లు అందని ద్రాక్షగా ఉన్నాయని తెలిపారు. అర్హుల ఎంపికలో అవకతవకలు జరిగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అర్హులకు ఇళ్ళు ఇవ్వడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు. అర్హులకు ఇంట్లు అందకపోవడం పట్ల గ్రామస్థులు కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అర్హులందరికీ ఈ పథకం అందేలా చూడాలని అధికారులు వేడుకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం అర్హులైన నిరుపేదలకు సొంత ఇల్లు ఇచ్చేందుకు ఉద్దేశించబడినప్పటికీ, ఎక్కడక్కడో అనర్హులు కూడా అనేక కారణాల వల్ల ఈ ఇళ్లను పొందడం ఏంటని బాధితులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రభుత్వం ఈ సమస్యలపై దృష్టి సారించి, తగిన చర్యలు తీసుకుని పేదలకు న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నారు.మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

**మరో సంచికలో మీ ప్రజాజ్యోతి లో ప్రత్యేక కథనం!.**

# నేడు బాధనకుర్తి లా స్వర్గీయ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ విగ్రహా ఆవిష్కరణ

**ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 19( ప్రజా జ్యోతి):** ప్రజల మనిషి బాధనకుర్తి గోదావరి వంతెన కృషి వలయుడు మాజీ ఎమ్మెల్యే జిల్లా పరిషత్ చైర్మన్ ఎంపీ గా పనిచేసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు విశిష్ట సేవాలందించిన స్వర్గీయ రాథోడ్ రమేష్ విగ్రహాన్ని నేడు సోమవారం ఉదయం ఆవిష్కరించడం జరుగుతుందని గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలిపారు ఖానాపూర్ మండలంలోని బాధనకుర్తి గ్రామంలో గ్రామస్తులచే ఏర్పాటు చేసిన విగ్రహ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడంనగేష్ స్వర్గీయ రాథోడ్ రమేష్ కుమారులు బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పాల్గొంటారన్నారు బీజేపీ పధాధీకారులు,సీనియర్ నాయకులు,రాథోడ్ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాధలకుర్తి గ్రామస్తులు కోరుతున్నారు



# మతోన్మాద హత్యను ఖండి స్తూ! నిండు గర్భిణి తలండి శ్రావణినీ హత్య చేసిన నింది తుడు శివార్ల సత్తయ్య కుటుం బాన్ని కఠినంగా శిక్షించాలి

- మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలి కూశన రాజన్న సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్.



**సిర్పూర్(టి) అక్టోబర్19, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గం లోనిదహేగాం మండలంలోని గెర్రే గ్రామంలో శివార్ల సత్తయ్య బేస్త కులానికి చెందిన వ్యక్తి తన కొడు కు కులం తక్కువ అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడని కక్షపూరితంగా ఇంట్లో ఎవరు లేని సమయంలో కోడలు నిండు గర్భి ణి అయిన శ్రావణి పై కత్తి,గొడ్డలి తో దాడి చేసి కిరాతకంగా హత్య చేశాడు. ఈ హత్యను సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుం దని. అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న మాట్లాడుతూ శ్రావణి హత్య ముమ్మాటికి కుల దురా హంకార హత్యనే అని ఇటువం టివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీస్ శాఖ వాళ్ళు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉన్న చట్టాలను ఉపయోగించి హత్యకు పాల్పడిన శివార్ల సత్తయ్య కుటుంబ సభ్యులు అయిన తన భార్య, పెద్దకొడుకు,కోడలులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వీళ్లకు పడే శిక్షను చూసి ఇంకా ఎవరైనా ఇటువంటి పని చేయా లంటే భయపడే విధంగా పోలీస్ శాఖ వ్యవహరించాలని కోరారు. శ్రావణి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.

# మంత్రి ఇలాకాలో ఆగని అక్రమ ఇసుక రవాణా..

- రెండు ట్రాక్టర్ల పట్టివేత

**చెన్నూర్ అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):** మంత్రి ఇలాకాలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట లేకపోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించినా, మంత్రి ఆదేశాలను అధికారులు బేకాతలు చేస్తూ అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు అనే విమర్శలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. కోటపల్లి మండలం ఎర్రాయిపేట గ్రామ సమీపంలోని గోదావరి నుండి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను మైనింగ్ సిబ్బంది నరేష్ ఆదివారం రోజున చెన్నూరు ట్రాక్టర్ అసోసియేషన్ యూనియన్ నాయకుల సహకారంతో పట్టుకున్నాడు. గత కొంత కాలంగా కోటపల్లి మండలానికి చెందిన పలువురు అధికార పార్టీ నేతలు గోదావరి నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారని, ఈ తతంగమంతా సమీప టీజీఎండీసీ అధికారులకు తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయాలని మైనింగ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించినప్పటికీ వారు విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న కారణంగానే అక్రమ ఇసుక రవాణా నాకు అడ్డు అదుపు లేకుండా పోతుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రావాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





# మైనర్ వాహనదారులను అడ్డుకున్న పోలీస్

**10 సైకిల్ మోటార్ల స్విజ్ ఎస్ ఐ రాహుల్ గైక్వాడ్**

**ఖానాపూర్ అక్టోబర్ 19( ప్రజా జ్యోతి):** ఖానాపూర్ పట్టణంలో ఆదివారం ఎస్ ఐ రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో మైనర్ బాలబాలికల వాహన చోదకులను అడ్డుకున్నారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని ఈ మేరకు 10 సైకిల్ మోటర్ లను సీజ్ చేసినట్టు తెలిపారు పసుపిల్లలకు వాహనాలను నడపడానికి అనుమతించిన కుటుంబ సభ్యులు సైతం నేరస్తులేనని ఎస్ఐ అన్నారు అవగాహన లేకుండా మోటార్ సైకిళ్లు మైనర్ నడపడం వల్ల అనర్ధాలతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశ ఉందని అన్నారు ఎస్పీ ఆదేశాల ప్రకారం గ్రామ పట్టణాల్లో పోలీసులు మైనర్ బాల బాలికలకు అవగాహన కల్పించడంతోపాటు తనిఖీ చేసి కేసులు వేస్తున్నామని హెచ్చరించారు

# మొక్క జొన్నతో పాటు సో యాబిన్,పత్తి కొనుగోలు కేం ద్రాలు ఏర్పాటు చేయాలి

**బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్**



**ఇచ్చోడ, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం మొక్క జొన్న తో పాటు సోయా బీన్స్,పత్తి కొను గోలు కేం ద్రాలు కూడా త్వరగా ఏర్పాటు చేయాలని బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ డిమాం డ్ చేశారు. ఆదివారం ఇచ్చోడ మండలకేంద్రంలోని స్థానిక వ్య వసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన మొక్క జొన్న కొ నుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలన మీద చి త్తశుద్ధి లేని ప్రభుత్వం మాకు ఉండడం మన దురదృష్టం అ ని అన్నారు.రబీ సీజన్ వచ్చిన కూడా కొనుగోలు కేంద్రాలను ఇంకా ప్రారమంచకపోడం ఏం టని అన్నారు. రైతుల ఆదా యానికి గండి కొట్టి దళారుల క డుపు నింపుతున్న ఈ కసాయి కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరో పించారు. నాడు ఇచ్చిన హా మీలు మర్చిపోయి రెండు సం వత్సరాల కాలం కాలయాపన చేసింది అని అన్నారు. అటు ఇప్పటికీ 50% మంది రైతుల కు రుణమాఫీ కాలేదని,గత ర బీ సీజన్ రైతు భరోసా ఇప్పటి వరకు రాలేదని, వచ్చే రైతు భ రోసా కూడా రైతులకు ఇస్తారో లేదో అనే అయోమయంలో అ న్నదాతలు ఉన్నారు అని అ న్నారు. ఈ ప్రభుతానికి రైతుల మీద ప్రేమ ఉంటే గత సీజన్లో ముంచిన రైతు భరోసా, రుణ మాఫీ రైతులకు అందించి ఈ ఈసారైనా రైతులకు ఎకరాకు 15 వేలు ఇస్తారన్న హామీ నిర వే ర్చాలని అన్నారు. ఈ కార్య క్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# అందరి ఆనందాల పండుగ దీపావళి

- వామనుడు బలిచక్రవర్తిని పాతాళానికి తొక్కింది
- త్రేతాయుగంలో శ్రీ రామచంద్ర స్వామి పట్టాభిషేకం
- క్రమార్క శకం ప్రారంభమైంది
- జైనుడు సిద్ధి పొందింది ఈరోజే



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 19,( ప్రజాజ్యోతి ):** నరకచతుర్ధశి ,దీపావళి సందర్భంగా స్థానిక జ్యోతిష్యులు ,వేదపండితులు శ్రీమాన్ ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ ప్రజాజ్యోతి తో దీపావళి పండుగ ప్రత్యేకం దీపావళి పండగ అందరి పండుగ "తమసోమా జ్యోతిర్గమయా" అని వేద వాక్కునకు ప్రతీకగా నిలిచే పర్వదినం. కొన్ని ప్రాంతాల్లో దీపావళి పండుగను ఐదు రోజులు ,మూడు రోజులు, రెండు రోజులుగా, జరుపుకుంటారు. మన ప్రాంతానికి సంబంధించి మాత్రం, ఈ పండుగను మూడు రోజులు జరుపుకునే ఆచారం ఉంది. మొదటి రోజు నరక చతుర్ధశి , రెండవ రోజు దీపావళి పండుగ, మూడవరోజు బలిపాడ్యమి, మన తెలుగువారు మాత్రం, మొదటి రెండు రోజుల ఉత్సవానికి ప్రాధాన్యత ఇస్తుంటారు. గుజరాత్ మహారాష్ట్ర ప్రజలు, ఈ పండుగను ఐదు రోజులు జరుపుకుంటారు.

**దీపావళి ప్రాశస్త్యం..**

సాక్షాత్ శ్రీమన్నారాయణునికి, భూదేవికి జన్మించిన కుమారుడు నరకుడు, తన దుశ్చేష్టితాలచే నరకాసురునిగా ప్రసిద్ధి పొందాడు. కుమారుడు తండ్రికి తగిన వానిగా ఎదిగి ప్రసిద్ధి పొందాలని సహనం , క్షమాగుణం కలబోసి లోకైక వీరునిగా చూడాలన్న వారి ఆశలు అడియాసలే అయ్యాయి. శ్రీమన్నారాయణుడు యోగనిద్ర నుండి లేచిన సమయంలో, భూదేవి స్వామిని తన కుమారుడైన నరకునికి శక్తివంతమైన వైష్ణవాస్త్రాన్ని ప్రసాదించమని కోరగా, స్వామి మన్నించి ఆ అస్త్రాన్ని ప్రసాదించాడు. దానితో నరకుడు వరునుడి నుండి శ్వేత చత్రాన్ని అపహరించి , దేవతలకు పూజ్యమైన అదితి కుండలాలను లాక్కున్నాడు , బలగర్వంతో లోకకంఠకుడిగా మారాడు .ఆ తర్వాత శ్రీకృష్ణుడు సత్యభామ సహాయంతో సుదర్శన చక్రంతో నరకాసురుడుని సంహరించాడు, ఆ ఆనందోత్సాహంతో ఆ రథంపై ధర్మ విజయం సాధించిన రోజుగా, ఈ ఆశ్వీయుజ కృష్ణ చతుర్దశిన ,నరక చతుర్ధశిగా జరుపుకుంటాం. నరకుని వద వలనే నరక చతుర్ధశి అని పేరు వచ్చిందని ,పురాణాలు తెలియజేస్తున్నాయి. నరకాసురుని వద విషయం తెలుసుకున్న జనులు ,నరక చతుర్ధశి తెల్లవారి సంతోషంతో దీపాలు వెలిగించి, భాణాసంచాను కాల్చి అమావాస్య చీకటిని పున్నమి జాబిలిగా మార్చారు.అందుకే ఇది దీపావళి అయ్యిందని, పెద్దలు చెబుతుంటారు. దీపావళి అంటే దీపాల వరుస, దీనిని కౌముది ఉత్సవం అని దీపావళిక , దివ్వెల పండుగ అని పిలుస్తుంటారు . ఈరోజు సూర్యోదయానికి ముందుగా లేచి పంచ పల్లవాలు అయిన మర్రి , మామిడి , మేడి ,జువ్వి రావి ఐదు రకాల ఆకులను నీళ్లలో వేసి, ఆ నీళ్లతో స్నానం చేస్తారు , సంధ్యా సమయంలో ద్వారానికి ఇరువైపులా రావి చెట్టు, తులసి ఇలా వీలైనన్ని చోట్ల దీపాలను వెలిగిస్తారు. ఆ తర్వాత లక్ష్మీ పూజలు జరుపుకొని , బాణాసంచాను పెద్ద ఎత్తున కాలుస్తారు, ఈ దీపావళికి ముందు వర్ష ఋతువు , ముగిసి శరదృతువు ప్రారంభమవుతుంది. వర్షాకాలపు ఈ దీపావళి రోజున కాల్చే బాణాసంచా వలన, దీనిలోని గంధకంతో క్రిమి కీటకాలు నశిస్తాయి ,ఇది సంప్రదాయానికి ,శాస్త్రీయత అనుసంధానికి ప్రతీకగా నిలుస్తుంది , దీపావళి గురించి మరికొన్ని విశేష కథలు ఉన్నాయి .వామనావతారం ఎత్తిన శ్రీహరిచే , బలి చక్రవర్తి పాతాళానికి తొక్క బడినది ఈరోజే ,ధర్మస్వరూపుడైన శ్రీరాముడు రావణ సంహారం చేసి , అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు ప్రజలంతా దీపాలతో స్వాగతం పలకగా , రామ పట్టాభిషేకం జరిగింది ఈ రోజునే , విక్రమార్కుడు రాజ్యాభిశుక్తుడైనది , విక్రమార్క శకం మొదలైనది ఈరోజే . జైన మతస్థాపకుడైన జైనుడు, సిద్ధి పొందినది ఈ రోజేనని , చారిత్రాత్మక , ఆధ్యాత్మిక గ్రంథాల వలన తెలుస్తుంది . దీపావళి రోజున ఒరిస్సా ,పశ్చిమ బెంగాల్లో " "జగదాత్రి" అనే పేరుతో, కాళీ పూజను , ఉత్తర ప్రదేశ్ లో "భారతమిలన్ "అనే పేరుతో, గుజరాత్ తమిళనాడు కేరళ రాష్ట్రాలలో "పశుపూజారి" అనే పేరుతో ,ఈ పండుగలను ఆచరిస్తారు .అంతేకాకుండా గుజరాత్ మహారాష్ట్ర వాసులకు దీపావళిని సంవత్సరాదిగా ఉగాదిగా జరుపుకుంటారు .దీపావళి నాడు వెలిగించే దీపం మనలో ఉండే ఈర్ష్యని , అసూయ , ప్రతీకారం, అన్నీ నాకే కావాలి, నేనే బాగుండాలి అనే ఆలోచన, అహంకారం , గర్వంలాంటి వాటిని తొలగిస్తుంది ,దైవీ సంపదను మనలో ప్రకాశింప చేస్తుందనీ పండితులు చెబుతుంటారు. దీపావళి మరుసటి రోజు విదియ తథిని యమద్వితీయ అంటారు."భగిని హస్తభోజనం" పేరుతో ఆత్మీయ వేడుక జరుపుకుంటారు. అన్నాచెల్లెళ్ల ప్రేమ వృద్ధికి ఈ ఉత్సవం దోహదపడుతుంది. ఇక వ్యాపారస్తులు దీపాల అలంకరణలో వారి వ్యాపార సముదాయాలలో, సంస్థలలో వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో లక్ష్మీ, సరస్వతి పూజలు నిర్వహించడం పరిపాటి.

# ప్రజల జీవితాల్లో సుఖ-శాంతులు, సమృద్ధి కలగాలి

**దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 19 ,( ప్రజాజ్యోతి ):** దీపావళి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు, అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయం సాధించిన ప్రతీకగా దీపావళిని జరుపుకుంటామని, ప్రతి ఇంటిలో ఆనందం, వెలుగు నిండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, సమృద్ధి కలగాలని కోరుకుంటూ, టపాసులు పేల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.

# గొండు కుల దండేరి పండుగకు హాజరైన డీసీసీ అధ్యక్షులు కూచడి శ్రీ హరి రావు





**సారంగాపూర్ అక్టోబర్ 19 (ప్రజాజోతి):** సారంగాపూర్ మండలం పెండల్ దరి గ్రామంలో దండేరి పండగ చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గుస్సాడీ వేషధారణలో శ్రీహరి రావు కు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని గొండ్ తెగ వారు తమ సంప్రదాయ పండుగ “దండేరి”ని ఎంతో ఉత్సాహంగా, ఆచార విశ్వాసాలతో, సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారని ,గ్రామంలోని గుస్సాడీ ముత్యాలు, గుస్సాడీ వేషధారణలో ఉన్న యువకులు పల్లె వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారన్నారు. పల్లెలో అంగరంగ వైభవంగా వెలుగులు, సంగీతం, నృత్యాలతో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. గుస్సాడీలతో కలిసి నృత్యం చేస్తూ వారిని ప్రోత్సహించారు. గొండ్ తెగ ప్రజల దండేరి పండుగ,ఆదివాసీ సాంప్రదాయ, సంస్కృతి, ఐక్యతకు ప్రతీక. ఈ పండుగను తరతరాలుగా కొనసాగించడం మన సమాజ గౌరవానికి సూచిక అని ఇలాంటి సాంప్రదాయ పండుగలు సమాజంలో ఐకమత్యం సంతోషం ఆనందం నింపుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, మండల నాయకులు, మధుకర్ దాసరి రమేష్, అడెల్లి ఆలయ ధర్మకర్త భోజన్న, పోతన్న,రాజేశ్వర్ ముత్యం రెడ్డి, పార్ పెల్లి మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమాజ్ అభివృద్ధికి పాటు పడాలి

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి):** కులస్తులు ఎంతో నమ్మకంతో గెలిపించిన నూతన కార్యవర్గ సభ్యులు ఖత్రి సమాజ్ అభి వృద్ధికి పాటుపడాలని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా సోమ వంశీయ సహస్రార్జున క్ష త్రియ (ఖత్రి) సమాజ్ అధ్యక్షునిగా బీజేపీ నేత ఆదిత్య ఖండే ష్కర్, ప్రధాన కార్యదర్శిగా బం డేవార్ రాజ్ శ్రీనివాస్ గెలుపొం దడంతో ఆదివారం నూతన అ ధ్యక్ష కార్యదర్శులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినం దించారు. కుల సంఘాలు పటి ష్టంగా ఉంటేనే సమాజంలో అ న్ని కులాలు అభివృద్ధి చెందేం దుకు ఆస్కారం ఉంటుందన్నా రు. ఈ కార్యక్రమంలో సమాజంలో అన్ని కులాలు అభివృ ద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఖత్రి సమాజ్ నాయకులు, మహిళలు, బీజేపీ నాయకులు జోగు రవి, అశోక్ రెడ్డి, సన్నీ, అర్జున్ తదితరులు పాల్గొన్నా రు.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుం బాలకు ఎమ్మెల్యే కోవలక్ష్మి ప్ర గాఢ సంతాపం, సానుభూతి





**కొమరం భీం ఆసిఫాబాద్ క్రైం, అక్టోబర్ 19,( ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ మండలం మో తుగూడ జాతీయ రహదారి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమా దంలో ఒకే కుటుంబానికి చెంది న ముగ్గురు మరణించడం ప లువురని తీవ్రంగా కలచివేసిం ది.ఈ విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ ల క్ష్మి వెంటనే స్పందించి, మృత దేహాలను ఉంచిన ప్రభుత్వ ఆ స్పత్రి మార్చురీకి హుటాహుటి న చేరుకున్నారు. మృతులను (జగన్, అనసూయ, చిన్నారి ప్రజ్ఞాశీల్) చూసి ఆమె తీవ్ర భా వోద్వేగానికి లోనై, కన్నీటి ప ర్యంతమయ్యారు. ఒకే కుటుం బంలో ముగ్గురు మృతి చెంద డం, దీపావళి పండుగ వేళ ఇ లాంటి విషాదం జరగడం తన హృదయాన్ని కలచివేసిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశా రు. మృతుల కుటుంబ సభ్యు లను ఓదార్చి, మీకు కుటుంబా నికి అండగా ఉంటానని వారికి ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.



# బాసర లో ఘనంగా చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠ

**కుంభాభిషేక మహోత్సవం**

**12 జ్యోతిర్ లింగాలు, స్పటిక లింగం ప్రాణప్రతిష్ట చేసిన శృం గేరి పీఠాధిపతి**

**పూజలు నిర్వహించిన ముధో ల్ ఎమ్మెల్యే పవార్ రామారా వు పటేల్**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని బాసర జ్ఞాన సరస్వతి అమ్మ వారి సన్నిధిలో శనివారం నుం డి లలిత చంద్రమౌళీశ్వరఆల య ప్రతిష్ట కుంభాభిషేక మహో త్సవం వైభవంగా జరుగుతుం ది. శృంగేరి శంకర మఠపీఠాధి పతి జగద్గురు విధు శేఖర భా రతి స్వామీజీ, ఆయన శిష్యు ల ఆ ధ్వర్యంలో ప్రత్యేక పూజ లు జరిగాయి. 12 జ్యోతిర్ లిం గాలు, స్పటిక లింగ ప్రాణ ప్రతి ష్ట చేశారు. ఈ మహోత్సవం లో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్, నిజామా బాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పా ల్ సూర్యనారాయణ గుప్తా పా ల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం జగద్గురు విధిశేఖర భారతి స్వామీజీ ఆశీస్సులు తీ సుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

# ఘనంగా వర్షావాస్ ముగింపు వేడుకలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (ప్రజాజోతి):** నిర్మల్ పట్టణంలోని సోఫీ నగర్ లో నిర్మల్ బుద్ధ విహార్ లో గత మూడు మాసాలుగా ఆషాడ మాసము మొదలుకొని అశ్వయుజ పౌర్ణిమ వరకు మూడు నెలలుగా కొనసాగిన వర్షవాస్ కార్యక్రమము ముగింపు ఉత్సవాన్ని ఆదివారం రోజు నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించరు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా తిమ్మాపూర్ మోక్షనందా బుద్ధ విహార్ వ్యవస్థాపకులు దమ్మ రక్షిత బంతే , ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. భగవాన్ బుద్ధుడు సూచించిన పంచశీల ఆష్టంగా మార్గాలను పాటించాలని తెలియజేస్తూ వర్షా వాస్ కార్యక్రమ ప్రాముఖ్యతను తెలియజేశారు.దానము శీలము నీ జీవితానికి పరిపూర్ణతను చేకూరుస్తాయని వారు ప్రవచించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుంటోళ్ల వెంకటస్వామి,మధుకర్ మునేశ్వర్, మురళీధర్, క్రాంతి కిరణ్, నారాయణ, గంగన్న, మధు, సాయన్న, మల్లాయి సాయిలు, సాగర్, మల్లయ్య, ప్రభాకర్ షానే, బొడ్డు లక్ష్మణ్, దేవుళ్ళ గంగాధర్, శాంతారాం జాడే, నిగులపు లింగన్న, బొబ్బిలి ప్రసాద్, మైపాల్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



## దండారి ఉత్సవాల్లో పాల్గొన్న ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి. నగేష్.





**బజార్ హత్నూర్, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలోఆదివారం రోజు దండారీ ఉత్సవాలు సంప్రదాయపద్ధతిలో ఘనంగా నిర్వహించారు. ఆ గ్రామస్తుల పిలుపుమేరకు దండారి ఉత్సవాలలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ పాల్గొన్నారు.దండారి ఉత్సవాలు మన పూర్వీకుల నుండి సాంస్కృతి సాంప్రదాయాల బద్ధంగా నిర్వహించడం జరుగుతుందని, ఎంతో భక్తి శ్రద్ధలతో దండారి ఉత్సవాలని ఆదివాసులు జరుపుకోవడం, గుస్సాడీలతో నృత్యాలు చేయడం చాలా సంతోషంగా ఉందని ఎంపీఈ సందర్భంగా మాట్లాడుతూ పేర్కొన్నారు. ఎంపీకి ముందుగా గ్రామస్తులు స్వాగతం పలికి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు,జిల్లా మండల నాయకులు గ్రామవాసులు, గుస్సాడీలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కౌట్ల బి శాంతినగర్ దుర్గ మాత కమిటీ యూత్ సభ్యులు

**సారంగాపూర్ అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** సారంగాపూర్ మండలం కౌట్ల (బి) గ్రామానికి చెందిన శాంతినగర్ కాలనీ వాసి షేక్ పయాజ్, ఎనిమిది నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అప్పటి నుండి వైద్యం కోసం ఎదురుచూస్తు న్నారు. ఆయనకు దుర్గామాత యూత్ సభ్యులు, గ్రామస్థుల సమన్వయంతో మానవతా దృక్పథంతో చేయూత అందించారు.కులమతాల భేదాలను పక్కనపెట్టి, దీపావళి పండుగ సందర్భంగా పయాజ్ కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడటంతో పాటు, ఆహార సామగ్రి వంటి అవసరమైన వస్తువులను కూడా అందించారు. ఈ కార్యంలో పాల్గొన్నవారు మానవతా విలువలు ఉన్నతంగా నిలబెట్టారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ, "షేక్ పయాజ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. కుటుంబ ఆర్థిక స్థితి కూడా



దయనీయంగా ఉంది. అలాంటి సమయంలో మనమంతా కలిసికట్టుగా ఉండి, అతనికి అవసరమైన వైద్యం కోసం మరింత చేయూత అందించాలి అని అన్నారు.ఈ ఘట్టం, మానవత్వమే మతం అనే నినాదానికి జీవింత ఉదాహరణగా నిలిచింది వీరికి పలువురు అభినందించారు.

# జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతం గా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దర్శనం





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా ఆదివారం ఉదయం కు టుంబ సభ్యులతో కలిసి జైనథ్ లోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయాన్ని సందర్శిం చి, స్వామి వారిని దర్శించుకు ని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు కలె క్టర్ కు పూర్ణకుంభంతో స్వాగ తం పలికి, ఆలయ చరిత్ర, పు రాతనత, ఆధ్యాత్మిక ప్రాము ఖ్యతపై వివరించారు. అలాగే ఆలయ అభివృద్ధి కార్యక్రమా లు, భక్తులకు అందిస్తున్న సౌక ర్యాలపై వివరణ ఇచ్చారు. కలె క్టర్ కుటుంబ సభ్యులకు ప్రసా దం అందజేసి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆల య ప్రాంగణం, పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ మాట్లాడు తూ, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిశుభ్ర త, పార్కింగ్, తాగునీరు, మరు గుదొడ్ల వంటి సౌకర్యాలపై ప్ర త్యేక దృష్టి పెట్టాలని సూచిం చారు. పచ్చదనం పెంపు, అం దమైన వసతులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పేలా చ ర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించా రు. ఆలయ పరిసరాల్లో భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా ఏర్పాట్లు చేయడంతో పా టు స్థానిక ప్రజల భాగస్వా మ్యంతో ఆలయ అభివృద్ధి కా ర్యక్రమాలను వేగవంతం చే యాలన్నారు. ఈ కార్యక్రమం లో అర్చకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.



## తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మంత్రరాజం సురేష్

**ఖానాపూర్ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్ర రాజం సురేష్ ను ఆదివారం హైదరాబాదులోని ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు రాష్ట్ర ఎన్నికలు నాంపల్లి క్రిమినల్ కోర్ట్ కాంప్లెక్స్ లో రాష్ట్ర కార్యవర్గం ఎన్నికలు జరిగాయి ఇందులో తెలంగాణ వ్యాప్తంగా బార్ అసోసియేషన్ లోని అధ్యక్షులుపాల్గొని ఓటు వినియోగించుకోన్నారు రాష్ట్ర కార్యవర్గంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ అసోసియేషన్ను చోటు దక్కడం పట్ల ఈ ప్రాంత న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు ఎన్నికైన మంత్రరాజం సురేష్ ను అభినందించారు

## మైనర్ అబ్బాయిలు ద్విచక్ర వాహనాలు నడపవద్దు ఎస్సై శ్రీకాంత్



**సారంగాపూర్ అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జానకీ షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ మండల పరిధిలో మైనర్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని స్థానిక ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.తనిఖీల్లో భాగంగా సరియైన పత్రాలు లేని 5 వాహనాలకు జరిమానా విధించామని ద్విచక్ర వాహనాలు నడిపిన మైనర్ అబ్బాయిలకు కౌన్సిలింగ్ నిర్వహించామని ఎటువంటి పరిస్థితిల్లో మైనర్ పిల్లలకు తల్లితండ్రులు వాహనాలు ఇవ్వవద్దని చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారని మైనర్ పిల్లలు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే వాహనాల యజమానుల పైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## దీపావళి, గుస్సాడి పండుగల పై ప్రజలకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుభాకాంక్షలు



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి):** దీపావళి, దండారి గుస్సాడి పండుగల సందర్భంగా ప్రజల కు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆది వారం శు భాకాంక్షలు తెలి పా రు.దీపావళి వెలుగుల పండు గగా ప్రతి ఇంటిలో ఆనందం, ఐకమత్యం, సంతోషం నిండా లని ఆకాంక్షించారు. ప్రజలు పండుగలను సురక్షితంగా, శాం తియుతంగా జరుపుకోవాలని సూచించారు. గిరిజనుల సాం ప్రదాయ పండుగ అయిన దం డారి గుస్సాడి సందర్భంగా గిరి జన సోదరులు, కళాకారులకు కలెక్టర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. గుస్సాడి నా ట్యం గిరిజన సంస్కృతి, సంప్ర దాయాల ప్రతీక అని పేర్కొన్నా రు. ఈ విలువైన వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపుని చ్చారు. ప్రజలందరూ పండుగ లను శాంతి, ఐకమత్యం, సోదరభావంతో జరుపుకోవాలని క లెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆదివాసి గూడెల్లో గుస్సాడీల సందడి

- బలిదానంతో దండారి మొదలు
- ప్రత్యేక వేషాధారణలు
- ఏత్మాసూర్ దేవతలకు పూజలు
- గుడిరేవు వద్ద పద్మల్పూరి కాకో ఆలయం
- భోగి పూజలతో గోండు గూడె ల్లో గుస్సాడీల వేడుక
- ఇంద్రాదేవికి ప్రత్యేక పూజలు
- ఇతర గ్రామాల గుస్సాడీలకు అథిత్యం
- గుస్సాడీ వేషాలు.. థింసా నృత్యాలు
- నువ్వుల నూనెతో పూజలు
- కొల బోడితో దండారి ముగిం పు
- ఆదివాసీ గోండు గిరిజనుల పవిత్రమైన పండగ





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి)** ఆదివాసీల జిల్లాగా పేరుపొంది న ఆదిలాబాద్ జిల్లాలో అడవి బిడ్డల సంస్కృతి సంప్రదాయా లు అందరికన్నా భిన్నంగా ఉం టాయి. ప్రతి ఏటా దీపావళి సందర్భంగా ఆదివాసీ గ్రామా ల్లో దండారీ ఉత్సవాలను వైభ వంగా జరుపుకుంటారు. ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలో దీపావ ళికి 8 రోజుల ముందు అన్ని గోండు, కొలాం గూడేలలో దం డారీ ఉత్సవాలను పురస్కరిం చుకొని తమ గ్రామ పటేల్ ఇం టి ఆవరణలో రంగు రంగుల విద్యుత్ కాంతుల మధ్య అలం కరణలు చేసి ముస్తాబు చేస్తా రు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆది వాసీలు ఏత్మాసూర్ పేన్ దేవ తలకు భోగి పూజలు నిర్వ హించి దండారీ ఉత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ప్ర త్యేక వేషా దారణలతో ఏత్మ సూర్ పేన్ దేవతలకు, గుడి రేవు వద్ద పద్మల్ పూరి కాకో ఆలయం లో ప్రత్యేక పూజలు చేస్తారు. భోగి పూజలతో గుండు గుడేల్లో గుస్సాడీలా వేడుక అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు ఇంద్ర దేవికి ప్రత్యేక పూజలు చేస్తారు ఇతర గ్రామాల మూసాడీలకు అతి ధ్యం ఇచ్చి దినమంతా వైభవం గా నృత్యాలు చేస్తూ ఆడుతూ పాడుతూ ఉంటారు. పటేల్ ఇంటి ఆవరణలో గుస్సాడీ టోపీలు, కోడాంగ్, డోల్, పెప్రే, స న్నాయిలు, తుడుం, డప్పులు, పాయిలీ, తబలాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వ హిస్తా రు. గుస్సా డీలకు ప్రత్యేక నై వేద్యాలు సమర్పించి, మొక్కు లు చెల్లించుకుంటారు. ఊ రి లోని చిన్న పెద్ద తేడాలు లేకుం డా అందరూ ఉపవాసాలను పాటిస్తారు. దండారీ ఉత్స వా లను దీపావళి తర్వాత 3 రో జుల వరకు నిర్వహించి, కొల బోడి ప్రత్యేక పూజలతో ము గింపు పలుకుతారు.





# సామూహిక దండారి ఉత్సవా లను విజయవంతం చేయాలి

**సామ్రాట్ అశోక్ చారిబుల్ ట్రస్ట్ చైర్మన్ ముస్తాపూర్ అశోక్**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం రాయిగూడ గ్రామం లో ఈనెల 21న నిర్వహించే సామూహిక దండారి ఉత్సవా లను ఆదివాసి గ్రామ పటేళ్లు దేవరి మహాజనులు విజయ వంతం చేయాలని సామ్రాట్ అశోక చారిబుల్ ట్రస్ట్ చైర్మన్ ముస్తాపూర్ అశోక్ అన్నారు. ఆదివారం సిరికొండ మండల కేంద్రంలోని రాయగూడ గ్రామం లో ఆదివాసి నాయకులతో క లిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న సామ్రాట్ అశోక్ చారిట బుల్ ట్రస్ట్, రాయిగూడ గ్రామ స్తుల ఆధ్వర్యంలో సామూహిక దండారి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్ర మానికి జిల్లా అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు హాజ రు కావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఆదివాసి గ్రామం నుండి గుసాడిలతో దండారి కార్యక్ర మానికి హాజరుకావాలని పి లుపునిచ్చారు. ఆదివాసి సం ప్రదాయ ప్రకారం పవిత్రంగా ఉండి నిర్వహించుకునే ఈ దం డారి ఉత్సవాలను మా సంస్థ ద్వారా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని సామ్రాట్ అశోక ట్రస్ట్ చైర్మన్ ముస్తాపూ ర్ అశోక్ అన్నారు. ఈ సామూ హిక దండారి ఉత్సవాలకు ప్ర తి గ్రామం నుండి, ప్రతి గూడెం నుండి గుసాడిలను తీసుకొని రాయిగూడ గ్రామానికి రావా లని, ప్రతి పటేల్ దేవరి మహాజన్ లను కోరారు. ప్రతి సంవ త్సరం కూడా సంస్థ ద్వారా



దం డారి ఉత్సవాలను నిర్వహిస్తు న్నామని, ప్రతి సంవత్సరం లా గానే ఈ సంవత్సరం కూడా నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడి ఏ పిఓ ఖుష్బూ గుప్తా, ప్రజా ప్రతినిధులను కూడా ఆహ్వా నించడం జరిగిందని అన్నారు. ఆదివాసి సంప్రదాయాల ప్రకా రం ఈ దండారి ఉత్సవాలను ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్నా మని, మండలంలోని ఆయా గ్రామాల ఆదివాసి నాయకు లు, యువకులు, మండల లోని ప్రజలందరూ కూడా ఈ దండారి ఉత్సవానికి రావాలని కోరారు. ప్రతి ఒక్కరు వచ్చి దం డారి ఉత్సవాలను విజయవం తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ, పెందూర్ లక్ష్మణ్, గ్రామ పటేల్ హనుమంత్ రావ్,సార్ మేడి అమృత్ రావు, దేవరీ శ్రీ కాంత్, మహాజన్ మధన్, ట్రస్ట్ సభ్యులు మారుతి, ఆశన్న, బాలాజీ, తదితరులు పాల్గొ న్నారు.



# రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**-భీమ్ ఆర్మీ అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్**

**బోథ్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓం ప్రకాష్, ఆర్టీసీ మెకానిక్, అను వ్యక్తి ఇటీవలే బాబాసాహెబ్ అంబేద్కర్ పై, రాజ్యాంగంపై, అంబేద్కర్ వల్ల, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల దేశం అభివృద్ధి చెందడం లేదని ఆర్థికంగా దేశం నష్టపోయిందని అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి ఓం ప్రకాష్ అనే వ్యక్తి పైన కఠిన చర్యలు తీసుకోవాలని రాజ్యాంగాన్ని దుర్భాషలాడడం అంటే దేశాన్ని, జాతీయవాదాన్ని, కించపరిచినట్టెనని కాబట్టి అట్టి వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేయాలని భీమ్ ఆర్మీ అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్ గారు అదేవిధంగా నాయకులు పాటిల్ అమృత్ రావ్, మద్దెల మహేష్, బత్తుల రమేష్ లు బోథ్ పోలీస్ స్టేషన్ యందు ఎస్ఐ కి ఫిర్యాదు చేయడం జరిగింది